రాగం: బిలహరి

తాళం: ఏక

శిఱుత నవ్వులవాడు శిన్నెక్క వీడు
వెఱపెఱుగడు సూడవే సిన్నెక్కా

1. పొలుసుమేనివాడు బోరవీపువాడు
సెలసుమోరవాడు సిన్నెక్కా
గొలుసులవంకల కోరలతో బూమి
వెలసినాడు సూడవే సిన్నెక్కా

2  మేటి కుఱుచవాడు మెడమీది గొడ్డలి
పీటకాలవాడు సిన్నెక్కా
అటదాని బాసి అడవిలో రాకాశి
వేటలాడీ జూడవే సిన్నెక్కా

3. బింకపుమోతల పిల్లగోవివాడు
సింకసూపులవాడు సిన్నెక్కా
కొంకొక కలికియై కొసరికూడె నన్ను
వేంకటేశుడు సూడవే సిన్నెక్కా